www.kalamjyothi.com


# కలంజ్యోతి

రేపటి కోసం

శుక్రవారం 31.01.2025

WANTED విలేఖరులు కావలెను

'కలంజ్యోతి' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతున్నది.





సెల్ : 9494 009 003

## ఇందిరమ్మ ఇళ్లపై

# స్పష్టత ఇవ్వాలి

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

2లో



## గాంధీ జీ వర్ధంతి సందర్భంగా
## రాష్ట్రపతి, ప్రధాని నివాళి

# బాపూ ఆదర్శాలు సదా స్మరణీయం



మహాత్మాగాంధీ ఆదర్శాలు దేశ నిర్మాణంలో మనందరినీ ప్రేరేపిస్తాయని, ఆయన త్యాగం ఎనలేనిదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ, ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా న్యూ ఢిల్లీలోని రాజ్ ఘాట్ గాంధీ స్మృతి స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు. బాపూ అపారమైన కృషి, సత్యం, అహింస, తిరుగులేని నిబద్ధతను కొనియాడారు. బాపూ సేవ, త్యాగాలు సదా స్మరణీయమే అని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని తోపాటు మహాత్మాగాంధీకి నివాళులర్పించిన వారిలో ఉపాధ్యక్షుడు జగదీప్ ధంఖర్, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా తదితరులున్నారు. – న్యూ ఢిల్లీ




## మహాత్ముడికి నివాళి

మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద మహాత్మునికి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ చేసిన అహింస పోరాటం, సేవలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎస్ శాంతి కుమారి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

– కలంజ్యోతి, హైదరాబాద్

కలంజ్యోతి
శుక్రవారం 31.01.2025



## ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలి

**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

- సొంత స్థలం లేని నిరుపేదలకు ఇళ్లను ఎలా కేటాయిస్తారు
- ఎలక్షన్ కోడ్ సాకుతో రైతు భరోసా నిలిపేస్తే ఊరుకోం

**కలంజ్యోతి, నిర్మల్ :**

అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని, ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు పరచడంలో 420 విధానం అమలు పరుస్తున్నదని ఎద్దేవా చేశారు. గతేడాదిగా అన్ని రంగాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఒక్క నిర్మల్ జిల్లాలో ఇల్లు లేని పేదల నుంచి 1.90 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఒక్కో నియోజక వర్గం నుంచి సుమారు 70 వేలకు పైగా దరఖాస్తులు వస్తే కేవలం 3500 ఇళ్లను మాత్రమే కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. అర్హులను ఎలా గుర్తిస్తారో దానికి సంబంధించిన పూర్తి ప్రణాళికను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డు జారీలపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జగిత్యాల జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్ కుమార్**

**శిశు మరణాలపై సమీక్ష**



**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కేంద్రంలోని వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024 ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి నేటి వరకు జరిగిన 104 చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ మరియు ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలంలోని వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్ డిఎస్ఓ తిరుపతి, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**



**కలంజ్యోతి, మంచిర్యాల :** పదో తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ కళాశాల, బాలికల వసతి గృహంలో గురువారం నిర్వహించిన ప్రేరణ అవగాహన తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలకు 50 రోజుల సమయం మాత్రమే ఉందని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏకాగ్రతతో చదవాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, ఇంచార్జి ఎస్సీ డీడీ రవీందర్ లతో పాటు సంబంధిత అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావు పేట మండల కేంద్రం నంబర్ వన్ కాలనీకి చెందిన సాదు శ్రీనివాస్ తల్లి సమ్మమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. మృతిడి కుటుంబ ఆర్థిక పరిస్థితి స్థానిక యువకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి తనవంతు సాయంగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, జంగిలి రాజు, యాకూబ్, నవీన్, ఆకులపల్లి సుదర్శన్, సాగర్, మధు, రమేష్, సతీష్, సాగర్, అనిల్, ప్రవీణ్, దిలీప్, పవన్, రాజేష్, లింగమూర్తి, రవి పాల్గొన్నారు.




## కొండగట్టు హుండీ ఆదాయం రూ.1.15కోట్లు

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు అధికారులు చేపట్టారు. 70 రోజులకు గానూ 12 హుండీలను లెక్కించగా, రూ.కోటి 15 లక్షలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే 55 గ్రాముల మిశ్రమ బంగారం, 300 గ్రాముల వెండి, 61 విదేశీ కరెన్సీ లభించినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

– కలంజ్యోతి, మల్యాల

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొక్కుల నాగభూషణం తల్లి కొక్కుల లక్ష్మీ గతేడాదిగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అయితే గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీతో పాటు నాగభూషణంతో ఎమ్మెల్సీ కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దొంగ అనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.





## మార్కండేయ జయంతి కరపత్ర ఆవిష్కరణ

**కలంజ్యోతి, జగిత్యాల :**

జిల్లా కేంద్రంలోని శ్రీభక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా, 49వ బ్రహ్మోత్సవాల కార్యక్రమ కరపత్రాలను జగిత్యాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. పట్టణంలోని శ్రీభక్త మార్కండేయ దేవాలయం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న మార్కండేయ జయంతి సందర్భంగా, ఫిబ్రవరి 9 నుండి 13 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆహ్వానించారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే కరపత్రతాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ లైబ్రెరీ డైరెక్టర్, జిల్లా పద్మశాలి ప్రధాన కార్యదర్శి చేట్ పల్లి సుధాకర్, సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్, చిన్న జీఆర్, ఉపాధ్యక్షులు బోగ రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరి గాదాసు రాజేందర్, జాయింట్ సెక్రెటరి మనపురి మహేష్, ట్రేజరర్ కొక్కుల ప్రభాకర్, మరియు డైరెక్టర్లు మంచాల జమున, మ్యాన శబరీ, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, వేముల శంకర్, సాంబరీ కళావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగు పవన్, భారత్, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**కలంజ్యోతి, మంచిర్యాల :** ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని టీ కన్వెన్షన్ హాల్ లో గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం, కంటి పరీక్షల శిబిరానికి డీసీపీ ఎ.భాస్కర్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు హరీష్ చంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ భాస్కర్ రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 53 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు.

### ప్రమాదాల నియంత్రణపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలి : నిర్మల్ కలెక్టర్

**కలంజ్యోతి, నిర్మల్ :** జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణ, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులు, గ్రామస్తులతో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడ్తాల్ సమీపంలో నిర్మించిన జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు అధికారులందరితో ఇప్పటికే పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన సంబంధిత అధికారులందరితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించిందన్నారు. సంబంధిత అధికారుల నుంచి వై జంక్షన్ సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరాలను తెలుసుకున్నారు. త్వరితగతిన గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్టీఓ దుర్గా ప్రసాద్, సోన్ తహ సీల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్ పాల్గొన్నారు.



## మల్యాలలో ఉచిత వైద్య శిబిరం

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కటకం వినయ్ ఆధ్వర్యంలో గురువారం ప్రతిమ ఆస్పత్రి కరీంనగర్ వైద్యులు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నీలం రవి, కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మల్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మండలాధ్యక్షుల నియామకం

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లాలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్లను బీజేపీ తెలంగాణ ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. మామడ మండలాధ్యక్షులుగా రంజిత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యునిగా నర్సయ్య నియమితులయ్యారు. లక్ష్మణ చాంద కు చిన్నయ్య, రంజిత్, సారంగాపూర్ మండలానికి కళా నరేష్, చౌహాన్ దిలీప్, దిలావర్ పూర్ కు అయిండ్ల నర్సారెడ్డి, పీసరి సాయిబాబా, నర్సాపూర్ కు బర్కుంట నరేందర్, ఎం వినోద్ రెడ్డి, నిర్మల్ మునిసిపల్ 1 విభాగానికి ఆకుల కార్తీక్, అల్లం భాస్కర్ రెండో విభాగానికి సుంకరి సాయి శ్రీరామోజు నరేష్, బాసరకు పుట్నాల సాయినాథ్, రమేష్ ల నియామకమయ్యారు.

## ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి

### ప్రగతిశీల మహిళా సంఘం

**కలంజ్యోతి, నిర్మల్:** జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య మహిళా సంఘం, ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమీకృత కలెక్టర్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల లక్ష్మి మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య రక్షణ ప్రభుత్వాల నైతిక బాధ్యత అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దీనికి విరుద్ధంగా ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమం అన్నట్లు ఉందని వి మర్శించారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దం గడిచినా జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌక ర్యాలు కల్పించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లిన రోగులకు ప్రభుత్వ వైద్యులు స్కానింగ్, సిటీ స్కాన్, ఎక్స్ రే లాంటి పరీక్షల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పంపిస్తున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రభు త్వ ఆస్పత్రులను కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం నాయకులు లక్ష్మి, విజయ, గంగామని, కవిత, కమల, బక్కన్న, నాయకులు గంగన్న, సాయన్న పాల్గొన్నారు.






## బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సత్యం పరామర్శ

**కలంజ్యోతి, మల్యాల :** ఇటీవల దుబాయ్ లో సూసైడ్ చేసుకున్న మల్యాల యువకుడు భోగ సాయి కుటుంబ సభ్యులను గురువారం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, భోగరాజలింగం, వీరబత్తిని ప్రసాద్, బట్టు విజయ్, సంత ప్రకాష్ రెడ్డి, వంశీ, శనిగారపు తిరుపతి, రామాంజనేయులు, నక్క అనిల్, తాళ్ళ హరినాథ్, కటకం వినయ్, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ వీ బూటకపు హామీలు

**కలంజ్యోతి, మల్యాల :** కాంగ్రెస్ పార్టీవీ బూటకపు హామీలని మండల బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్యాల అంగడి బజార్ లోని గాంధీ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేటీఆర్ పిలుపు మేరకు గాంధీ విగ్రహంకు వినతిపత్రం సమర్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం శ్రీనివాస్, బద్దం తిరుపతిరెడ్డి, సామల దేవరాజు, గడ్డం రాజేశం, అజార్, రియాజ్, దుర్గయ్య, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయాలి


**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలంలోని కొత్తకొండలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎన్నికలకు ముందు 420 హామీలను నెరవేరుస్తామని ఊరూరా తిరిగిన కాంగ్రెస్ నాయ కులు ఇప్పుడు ముఖం చాటేశారని ఆరోపించారు. ఇకనైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో జెడ్పీ మాజీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్, మాజీ జెడ్పిటిసి వంగ రవి, మాజీ ఎంపీపీ సంగ సంపత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, నాయకులు వంగ రవి, మాడిశెట్టి కుమారస్వామి, శనిగరం సదానందం, రచ్చ సంపత్, ఎదురాపురం మొగిలి, గుడి కందుల రాజు పాల్గొన్నారు.



## ఓ మహాత్మా ఈ అసమర్ధ ప్రభుత్వం


# కళ్లు తెరిపించు..

### జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత



**కలంజ్యోతి, జగిత్యాల :** ఓ మహాత్మా ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికి 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా, జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల భావి చౌరస్తా వద్ద గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులతో జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను కేసీఆర్ నేతృత్వంలో ప్రగతిపథంలో నడిపించామన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా నేటికి 420 రోజులు పూర్తిచేసుకుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో రేవంత్ రెడ్డి ప్రజలను వంచిస్తున్నారని దుయ్యబట్టారు. ఓవైపు రుణమాఫీ మోసం, మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కాంగ్రెస్ పార్టీ కారణమైందన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని గాంధీ విగ్రహం వద్ద వేడుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద రావు, పట్టణ ఉపాధ్యక్షుడు వొళ్లం మల్లేష్, అర్బన్ రూరల్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, ఆనందరావు, నాయకులు గంగారెడ్డి, వెంకటేశ్వర్లు, నక్క గంగాధర్, నాడెం శంకర్, రిజ్వన్, దేవేందర్ నాయక్, బుర్ర ప్రవీణ్ గౌడ్ , రాజన్న, మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, భక్కశెట్టి లక్మీ యూత్ నాయకులు హరీష్, సనీత్ రావు, ప్ర ణయ్, ప్రతాప్, భగవాన్, వెంకట్, భూమేష్, ఆసీఫ్, వేణు మాధవ్ ఫాహాద్ అజయ్, సాయి చందు శ్రీనివాస్ నవీన్ ,పెండం చిన్న గంగాధర్, గంగాధర్, తరుణ్, లక్ష్మణ్, రాము పాల్గొన్నారు.





## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### ఐఎంఎస్ సంస్కృతిలో ఘనంగా స్వయంపాలన

**కలంజ్యోతి, నల్గొండ :** విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నల్గొండ జిల్లా కేంద్రానికి చెందిన ఐఎంఎస్ సంస్కృతి హైస్కూల్ చైర్మన్ జానకి రాంరెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని సూచించారు. గురువారం ఐఎంఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జానకీ రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. అనంతరం స్వయం పాలనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ బహుమతులు ప్రదానం చేశారు.



## గాంధీ విగ్రహానికి వినతి


**కలంజ్యోతి, నర్సాపూర్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయకపోవడంతో నిరసనగా బీఆర్ఎస్ దౌల్తాబాద్ అధ్యక్షు లు హజ్జు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హజ్జు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికా రంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క ఆమె నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఏ ఒక్క ఆమె నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల పక్షానా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పటేల్, కిషన్ గౌడ్, నవీన్, యాదయ్య, నందు, సదానందం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

Cinema కలంజ్యోతి
శుక్రవారం 31.01.2025

# చిరంజీవి విశ్వంభర
# రిలీజ్ డేట్ ఫిక్స్

మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ వశిష్ట కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ వెయిటెడ్ చిత్రం విశ్వంభర. ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. గతంలో విశ్వంభర  మూవీని సంక్రాంతికి స్పెషల్‌గా రిలీజ్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే.. అదే సమయంలో రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' రిలీజ్‌కు ఉండటంతో అప్పట్లో విశ్వంభర రిలీజ్‌కు వాయిదా వేశారు. ఇక దాని తర్వాత చిరంజీవి సినిమా విడుదల తేదీని ఇప్పటివరకు ప్రకటించలేదు. దీంతో మెగా ఫ్యాన్స్ కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ క్రమంలోనే తాజాగా మెగా అభిమానులకు ఓ గుడ్ న్యూస్ అందింది. ఫిలిమ్ వర్గాల నుంచి అందుకున్న సమాచారం మేరకు.. విశ్వంభర చిత్రాన్ని మే 9న థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ట్వీట్ నెట్టింట వైరల్ కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు నెటిజన్లు. ఈ సోషియోఫాంటసీ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై వి. వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి , అషిక రంగనాథ్ , ఇషా చావ్లా , సురభి, కునాల్ కపూర్ కీలక పాత్రులు పోషిస్తున్నారు.





## త్యాగధనుల సేవలు
# చిరస్మరణీయం
## కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** దేశ స్వాతంత్ర్య పోరాటంలో త్యాగధనుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గాంధీజీ సేవలను స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసా మార్గంలో అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని, జాతిపితగా గౌరవించుకుంటున్నామని అన్నారు. మహనీయులు చూపిన మార్గాలను ఆచరిస్తూ దేశాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అహింసా మార్గం మార్గదర్శకం

**కలంజ్యోతి, నర్సంపేట :** మహాత్మాగాంధీ చూపిన శాంతి, అహింసా మార్గం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచాయని డఫోడిల్స్ (సీబీఎస్ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. గురువారం నర్సంపేట కేంద్రంలోని డఫోడిల్స్ పాఠశాలలో గాంధీ వర్ధంతి సంద ర్భంగా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ.. మహా త్మాగాంధీ తన సత్య అహింస మార్గం ద్వారా భరత జాతి యావత్తును ఒక్కటి చేసి అడుగులో అడుగు వేసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టారని అటువంటి మహానుభావుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ



నడవాలని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రీటా, శశికల, హెచ్ఆర్డీ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో..

**కలంజ్యోతి, హైదరాబాద్ :** హైదరాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని వనస్థలిపురం లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశంగౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.





# మహనీయుడు గాంధీజీ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** హింసకు ఏమాత్రం తావివ్వకుండా.. అహింస మార్గంలో దేశానికి స్వతంత్ర్యం తీసుకురావడంలో విజయం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కాంగ్రెస్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పార్టీ కార్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, జోరు వీరయ్య, మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ, రమేష్, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఈశ్వర్, హంస వీరస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క బాసర సరస్వతీ దేవి అమ్మవారిని గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు . తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.**

– కలంజ్యోతి, నిర్మల్

